తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 12 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

## అధిక వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు
# జాగ్రత్తా ఉండాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




నల్లగొండ, అక్టోబర్ 12(జనం సాక్షి) అధిక వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్తా ఉండాలి అని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. అధిక వడ్డీ ఆశ చూపి 50 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేసిన నిందితుడు బాలాజీ నాయక్ ను అరెస్టు చేసి శనివారంజిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. పలుగు తండా వద్దిపట్ల గ్రామానికి చెందిన రామవత్ బాలాజీ నాయక్ 2019 సంవత్సరంలో డిగ్రీ లో ఫెయిల్ అయిన తరువాత 2020 సంవత్సరంలో ఐస్ క్రీమ్ పర్లాల్ వ్యాపారం కొరకు బంధువుల వద్ద 5 లక్షల రూపాయలు రెండు రూపాయల వడ్డీతో తీసుకొని వ్యాపారంలో నష్ట పోయినాడు. తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని డబ్బులు 2 రూపాయల వడ్డీకి దొరకగపొగ 6 రూపాయల వడ్డీ ఇస్తానని ఆశ చూపి నమ్మించి. అదే గ్రామానికి చెందిన వారి నుంచి 10 లక్షలు ఒకరి వద్ద, 5 లక్షలు మరొకరి వద్ద తీసుకొని వడ్డీ చెల్లిస్తూ నమ్మించగా వీరిని చూసి మరి కొంత మంది ఏజెంట్లను పలుగు తండా మరియు చుట్టూ ప్రక్కల గిరిజన తాండలు, గ్రామాల నుండి ఏర్పాటు చేసుకొని అధిక వడ్డీ ఇస్తానని ఆశ పెట్టి వీరి వద్ద డబ్బులు తీసుకొని వారికి ప్రామిసరీ నోట్లు వ్రాసి ఇచ్చి నెలకు 10 రూపాయల వడ్డీ చెల్లించేవాడు. బాలాజీ నాయక్ తన విలాసవంతమైన జీవన శైలిని ఖరిదైన కార్లు మరియు విల్లాలు కొనుగోలు చేసి జనాల నమ్మకాన్ని చూరగొన్నాడు. ఏజెంట్లు (తన బందువులు, అదే కమ్యూనిటీకి చెందిన స్నేహితులు) చుట్టూ ప్రక్కల గిరిజన తండాలు పుట్టనగండి తండా, గడ్డమీది తండా, చింతల్ తండా, నక్కల పేట తండా,పావురాల గట్టు,వద్ద పట్ల గ్రామాల గిరిజన ప్రజల వద్ద అదిక వడ్డీ ఆశ చూపి వారి వద్ద డబ్బులు వసూలు చేసి వారికి ప్రామిసరీ నోట్లు వ్రాసి ఇచ్చి ఇట్టి డబ్బులను బాలాజీ నాయక్ కి ఇచ్చేవారు. ఈ విదంగా బాలాజీ నాయక్ కోట్ల డబ్బులు వసూలు చేశాడు.ఇట్టి డబ్బులతో ఇతను మరియు ఇతని బంధువుల మరియు స్నేహితుల పేర్లతో వ్యవసాయ భూములు, ఇండ్లు కరీదైన కార్లు, బైక్ లు కొని జల్సాలు చేసేవాడు. ఇంకా అధిక డబ్బులు వసూలు చేసే ఉద్దేశంతో నెలకు 10 రూపాయల వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి కోట్లలో డబ్బులు వసూలు చేసి వడ్డీ మాత్రమే ఇచ్చి బాదితుల వద్ద ఉన్న ప్రామిసరీ నోటు వెనుకల వడ్డీ ఇచ్చినట్లు వ్రాసి పాత ప్రామిసరీ నోటు తీసుకొని కొత్త ప్రామిసరీ నోటు అదే అసలు అమౌంట్ కి వ్రాసి ఇచ్చేవాడు.ఇలా వచ్చిన కోట్ల డబ్బులతో %ఆఱఅవం% పాప్ పర్మిషన్ ల కోసం సుమారు 2.3 కోట్లు, స్టాక్ మార్కెట్ Intra day on (futures and options) , RBN software solution software company లలో పెట్టుబడులు పెట్టి నష్ట పోయినాడు.బ్యాంక్ లో వచ్చే వడ్డీ కంటే పది రేట్లు ఎక్కువ వడ్డీ ఇవ్వడం తో జనాలు ఆకర్షితులై బాలాజీ నాయక్ కి అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చారు.గత కొన్ని నెలలుగా బాదితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేక పోయే సరికి బాదితులు బాలాజీ నాయక్ పై వత్తిడి చేయడం ప్రారంబించారు. ఇన్ని డబ్బులు ఇవ్వలేక బాలాజీ నాయక్ బాదితుల నుండి మిగతా 2లో



## నేడే తుంగతుర్తికి ముఖ్యమంత్రి రాక

**తుంగతుర్తి అక్టోబర్ 11 (జనంసాక్షి) :** నేడు తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించనున్న మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సంతాప సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. మిగతా 2లో

## మైనర్లకు వాహనాలు ఇస్తే
# కఠిన చర్యలు..
### పట్టణ సీఐ శివశంకర్..



**కోదాడ, అక్టోబర్ 11 (జనంసాక్షి):** మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని కోదాడ టౌన్ సీఐ శివశంకర్ అన్నారు.శనివారం పట్టణంలో మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి 35 ద్విచక్ర వాహనాలు, డ్రైవ్ చేసిన వ్యక్తులు వారి తల్లిదండ్రులు అందరికీ పట్టణ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి. అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే మిగతా 3లో

## ఒంటరి వృద్ధ మహిళపై దాడి
### మూడు తులాల బంగారం చోరీ..



**హాలియా సెప్టెంబర్ 11 జనంసాక్షి :** ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలపై దాడి చేసి బంగారం చోరీ చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. హాలియా పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఐతగోని సత్తెమ్మ (65) శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయం లో ఇంట్లో ఉండగా నరేందర్ అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడి సత్యమ్మ పై దాడి చేసి మిగతా 2లో



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**కనగల్, అక్టోబర్ 11 (జనంసాక్షి)** మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న చిలకమరి శ్రవణ్ కుమార్ చార్యుల కూతురు వివాహం జి. ఎం. కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగింది. ఈ వివాహానికి నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అయిత గోని యాదయ్య గౌడ్, రేగట్టే మల్లికార్జు రెడ్డి, ఎల్లమ్మ గుడి మాజీ చైర్మన్ లు అలుగుబెల్లి నరసింహారెడ్డి, నల్లబోతు యాదగిరి, మేక ఉమా రెడ్డి, జనుకుంట్ల అంజయ్య గౌడ్, నరసింహ గౌడ్ ఆర్ఎస్ఎల్ శర్మ, నల్లగొండ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తదితరులున్నారు.




## నూతన పీఆర్సీ కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన నూతన పీఆర్సీ కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సంఘ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పెండింగ్ లో ఉన్న ఐదు విడతల డిఏలను వెంటనే ప్రకటించాలని,దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ కి సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులైన జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, టీఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు.డీఈఓ,డిప్యూటీ డిఇఓ ,ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీచేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఆర్.దామోదర్, ఎన్.నాగేశ్వరరావు, బి.ఆడం, ఎస్.సోమయ్య ,వెలుగు రమేష్ ,చిలక రమేష్, డీ.లాలు, కే పాండు రంగాచారి, బాల సైదిరెడ్డి, రవీందర్ , ఎన్.సాంబయ్య, ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా సిసిఆర్ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు

**కోదాడ, అక్టోబర్ 11 (జనంసాక్షి):**
పాఠశాల ఆవిర్భావం నుండి నేటి వరకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థులను తీర్చు దిద్దుతున్న విద్యా సంస్థ సేంట్ జోసఫ్ సిసిఆర్ అని బిషప్ ధమన్ కుమార్ అన్నారు. శనివారం కోదాడ సిసిఆర్ విద్యా నిలయంలో పాఠశాల స్వర్ణోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతోనే వినయం, క్రమశిక్షణ అలవడుతాయని సిసిఆర్ ఉపాధ్యాయులు ఉన్నత విలువలతో కూడిన విద్యను గత 50 ఏళ్లుగా విద్యార్థులకు బోధించారన్నారు. ఏసుప్రభు బోధనలు ప్రేమా, శాంతి, కరుణ, జాలి, దయ పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆనాటి పూర్వ విద్యార్థులు చేరుకోవడానికి ప్రధాన భూమిక అన్నారు. ఎంతోమంది త్యాగమూర్తుల సేవల ఫలితంగానే దిగ్విజయంగా ఈ పాఠశాల నేటి వరకు కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో సిసిఆర్ పాఠశాల సఫలీకృతమైందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పాఠశాల తల్లిదండ్రుల అభిమానాన్ని పొందిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆన్ జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో గత 50 ఏళ్ల నుండి వేలాదిమంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. సంస్థ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉన్నత ప్రమాణాలు, విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పాఠశాలలో అమలు చేస్తున్నామని అన్నారు. పాఠశాల నివేదికను సమర్పించారు. స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సుపీరియర్ జనరల్ జపమాల వట్టే, ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శేరీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

**మునగాల, అక్టోబర్ 11(జనంసాక్షి):**
మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్నదానం కార్యక్రామాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం దేవాలయ చైర్మెన్ పొలిశెట్టి శ్రీనివాసరావు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత ప్రతి శనివారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎందరో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి సహకరించడం సంతోషకరమని అన్నారు. ఇలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ధన్య వ్యవసాయ పథకం ప్రారంభం

**చౌటుప్పల్ అక్టోబర్ 11 (జనంసాక్షి)**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ప్రధానమంత్రి ధన్య వ్యవసాయ పథకం, పప్పు ధాన్యాల స్వాలంబన మిషన్ ప్రారంభోత్సవ వీడియో కాన్ఫరెన్స్‌లో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన వ్యవసాయ పథకాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వావలంబన సాధించే లక్ష్యాలపై ఏర్పాటు చేసిన ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొని వీక్షించారు.రైతులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,బాబు శ్రీకాంత్, చప్పిడి సంజీవరెడ్డి, రైతులు మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నేడే తుంగతుర్తికి ముఖ్యమంత్రి రాక

ఈ మేరకు ఆయన తుంగతుర్తి కి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి దశదినకర్మలో పాల్గొని సంతాప సభలో ప్రసంగించనున్నారు. ఆయన వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు మందుల సామేలతో పాటు ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు ఈ మేరకు జిల్లా ఎస్పీ నరసింహ శనివారం హెలిప్యాడ్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు అనంతరం సభాస్థలికి వచ్చే ఏర్పాట్లను పరిశీలించారు, వారి వెంట సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ %ఎశీ% వేనారెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్డిఓ వేణు మాధవరావు, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డి ఈ పద్మావతి,ఏ ఈ యుగంధర్ సిఐ,ఎస్ఐలు పాల్గొన్నారు.

## అధిక వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్తా ఉండాలి..

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తప్పిచ్చుకొని పారిపోయాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోలీసులు %జతీ.చీశీ 153 /2025 బ/o 316(2),318(4) దీచీ%, సెక్షన్ 5 ఆఫ్ %ుూ% ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్. 1999 ఆఫ్ మరియు %జతీ.చీశీ 154 /2025 బ/o 316(2),318(4) దీచీ%, సెక్షన్ 5 ఆఫ్ %ుూ% ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్. 1999 ఆఫ్ మరియు %జతీ.చీశీ 157/2025 బ/o 316(2),318(4) దీచీ%, సెక్షన్ 5 ఆఫ్ %ుూ% ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్. 1999 ఆఫ్ గుడిపల్లి పోలీస్ స్టేషన్లో నమోదు చేసి నిందితుని నుండి పర్చునార్ కారు, స్కార్పియో కారు. (వీటి విలువ సుమారు 80 లక్షలు)మరియు విలువైన ఆస్తికి సంబందించిన పత్రాలు మిర్యాలగూడ, హయత్ నగర్, నేరేడుచర్ల, పలుగు తండా లో ఇల్లు, మరియు దామరచర్ల, వడ్డీ పట్ల లో వ్యవసాయ భూమి మరియు బాదితులకు వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, (36) ఖాళీ ప్రామిసరీ నోట్లు (77).7 సెల్ ఫోన్లు. (విలువ 5.5 లక్షలు) పోలీసుల పంచనామ ప్రకారం సుమారు 106 మంది బాదితులు అని తెలిసింది.అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి దాదాపు 50 కోట్ల మేర అమాయక ప్రజల వద్ద నుండి వసూల్ చేసినట్లు అంచనా అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడతూ బాదితులు ఎవ్వరూ వత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని, మద్యవర్తులను నమ్మి మోసపోవద్దు. బాడితులు నేరుగా వారి వద్ద ఉన్న పత్రాలతో గుడిపల్లి పోలీస్ వారిని సంప్రదించి కేసులు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాలాజీ నాయక్ మరియు ఇతని బీనామి ఆస్తులను పోలీస్ విచారణ చేపట్టి, గుర్తించి ప్రభుత్వం ద్వారా జప్తు చేయబడుతాయి తదుపరి కోర్టు ద్వారా బాదితులకు రికవరీ చేయబడతుంది అని ఈ కేసులు అడిషనల్ యస్.పి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు తో విచారణ జరుగుతుందని తెలిపారు.

## ఒంటరి వృద్ధ మహిళపై దాడి.. మూడు తులాల బంగారం చోరీ...

మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు దోచుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా తీవ్రంగా గాయపడిన సత్యమ్మ ను వెంటనే స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఇట్టి విషయమై కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు హాలియా సీఐ సతీష్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**బంగారం కోసమే దాడి...?**
వృద్ధ మహిళ సత్యమ్మ పై నరేందర్ అనే వ్యక్తి దాడి చేసి మూడు తులాల బంగారం గొలుసు చోరీ చేసిన విషయంపై పోలీసులు లోతుగా విచారణ చేపడుతున్నారు. కాగా ఘటనకు పాల్పడిన నిందితుడు ఇంటి దొంగలే అన్న విషయంపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లుగా సమాచారం. ఇందుకోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.

## బండరామారం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ

**తుంగతుర్తి అక్టోబర్ 11 (జనంసాక్షి)**
మండల పరిధిలోని బండరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గూగులొతు గీత పాఠశాల కోసం సౌండ్ సిస్టమ్ ను శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఏ హకీమ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గీత కి కృతజ్ఞతలు తెలిపారు. బహుకరించిన సౌండ్ సిస్టం ను పాఠశాల హెడ్మాస్టర్ చే ప్రారంభించారు.



## ఆరు గ్యారంటీల హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**తుంగతుర్తి అక్టోబర్ 11 (జనంసాక్షి)**
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఆడపడుచులను, అన్నదమ్ము లను వృద్ధులను, రైతులను నేరుగా కలిసి ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతోమాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలతో వాడవాడలా ఇంటింటికి తిరిగి



కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని రంగాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పాలనపై కోపంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. కేసీఆర్ కంటే గొప్పగా అభివృద్ధి చేస్తామని మాయమాటలతో ఆశలు పెంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, పులుసు ఐక్కయ్య, ఉప్పుల వెంకన్న, చల్ల కృష్ణమూర్తి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు..

**పట్టణ సీఐ శివశంకర్..**
కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహన దారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నడిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో అరుదైన రక్తదానం

### మానవత్వం చాటుకున్న జనయేత్రి ఫౌండేషన్ సభ్యుడు వెంకన్న



**వేములపల్లి అక్టోబర్ 11 జనవరి (జనంసాక్షి):**
ఆపద సమయంలో అవసరమైన రక్తదానం చేసి అపన్నహస్తం అందించడంలో జనేయత్రి ఫౌండేషన్ సభ్యులు ముందుండి తమకు తామే సాటి అని నిరూపించుకుంటున్నారు. మిర్యాలగూడ పట్టణం లోని సరిత ఆసుపత్రిలో ఉట్లపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు డెలివరీ కోసం శస్త్ర చికిత్స నిమిత్తం అరుదైనరక్తంబీనెగెటివ్అత్యవసరమైంది. పేషెంట్ కుటుంబ సభ్యులు మేధ ఫౌండేషన్ కో ఫౌండర్ నాగరాజు ను సంప్రదించగా మిర్యాలగూడ లో సత్యం డిస్ట్రిబ్యూటర్స్ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు శాంతినగర్ నివాసి దేవులపల్లి వెంకన్న ఆసుపత్రికి వచ్చి 16 వ సారి రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఆదుకున్నందుకు పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాతకు ధన్యవాదాలు తెలిపారు. సామాజిక వేత్తలు జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్, మేధ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పిన్నం వేణుగోపాలచారి, ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడు మృతి



**చౌటుప్పల్ అక్టోబర్ 11 (జనంసాక్షి)**
తాటిచెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని పీపల్ పహాడ్ లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పులసగారి వెంకటేశం (54) కల్లు గీత వృత్తి ఆధారంగా జీవనం సాగిస్తున్నాడు. వృత్తిలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు గ్రామానికి చెందిన నల్లంగి బుచ్చయ్య పొలంలోని తాటిచెట్టు ఎక్కడానికి వెళ్ళాడు. అతనితోపాటు వెళ్లిన మరో వ్యక్తి నల్లంకి ఈశ్వరయ్య,వెంకటేశం తాటిచెట్టు ఎక్కి చాలా సమయం గడిచినా తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చి సుమారు 11 గంటల సమయంలో ఆ చెట్టు వద్దకు వెళ్లి చూడగా అప్పటికే వెంకటేశం తాటిచెట్టు పైనుంచి కాలుజారి కింద పడిపోయి,ఛాతీ వద్ద తీవ్ర గాయాలై చనిపోయి ఉన్నాడు.వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు మృతుడి కుమారుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరికరాల పంపిణీ



**తుంగతుర్తి అక్టోబర్ 11 (జనంసాక్షి)**
తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం కొనుగోలు చేయు ఎంఎస్పి పరికరాలను శనివారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి వైస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, మ్యాచర్లు, తార్పాన్లు, కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకులు తీసుకుని వెళ్లాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వము మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తొలి ఏడాదిలోనే రైతు రుణమాఫీ వరికి బోనస్ పథకాలను అమలు చేసిన ప్రజా ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసా పేరుతో తమది రైతు పక్షపాత ప్రభుత్వాన్ని సగర్వంగా చెప్పుకునే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో విప్లవం తీసుకొచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ స్వీకారం చుట్టిన కొత్త పథకం ప్రారంభ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు. రైతులకు అండగా ఉండేందుకు ధాన్య యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య మధు నాయక్, సగ్గం నర్సయ్య, వాసం వెంకన్న, అమృతమల్లు, బానోత్ శ్రీను నాయక్, సిబ్బంది రమేష్, అఖిల్, లింగరాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి సాయం అందజేత

**కారేపల్లి, అక్టోబర్11(జనంసాక్షి) :**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి చిన్ననాటి మిత్రులు శనివారం సాయం అందజేసి ధైర్యం చెప్పారు. కారేపల్లి మండలం పేరుపల్లి కి చెందిన యువకుడు సిరికొండ కృష్ణారావు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మఋతుడు 2000-01 సంవత్సరంలో కారేపల్లి హైస్కూల్లో పదవ తరగతి చదివాడు. అనాటి స్నేహితుల బృందం వాట్సాప్ ద్వారా సేకరించిన రూ.13 వేలు నగదును శనివారం ఆ గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో బాధితుడు కుటుంబానికి అందించారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్ర బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.



## స్త్రీలు అన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పుడే దేశాభివృద్ధి

### కస్తూరి ప్రభాకర్



**మిర్యాలగూడ, అక్టోబర్ 11,(జనంసాక్షి)**
స్త్రీలు అని రంగాల్లో సాధికారిత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు.శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని,మొట్టమొదట ఈ దేశంలో బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. విద్యార్థినిలు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదని అన్నారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు.యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్ సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి,ఉపాధ్యాయుని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలను పొందాలి

- అధిక వడ్డీలకు రుణాలు తెచ్చుకొని మోసపోవద్దు
- శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ పొదుపు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఆరో బ్రాంచ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, అక్టోబర్ 11, ( జనంసాక్షి)** అధిక వడ్డీ వ్యాపారస్తుల వద్ద రుణాలు తీసుకొని ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ పొదుపు క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్ ఆరో బ్రాంచ్‌ను ఆయన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. చిన్న గృహ అవసరాల కోసం లోన్ యాప్స్ ద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు తీసుకోవడం ద్వారా నమ్మకంతో పాటు తక్కువ వడ్డీతో తగు సౌకర్యం ఉంటుందన్నారు. ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజినల్ హెడ్ ఎస్కే హమీద్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు ఈ సొసైటీల ద్వారా సభ్యత్వం తీసుకోవడం వలన పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ సభ్యులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించడం జరుగుతుందన్నారు.. ఫినో పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రజలకు వంద రూపాయలకే సేవింగ్ అకౌంట్ ను తీసుకోవచ్చని దీని ద్వారా వందరోజుల ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, పీఎం కిసాన్, గ్యాస్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలకు వర్తించే విధంగా అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ సబ్సిడీలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పొదుపు డిపాజిట్లపై 12 శాతం వరకు వడ్డీ ఇస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మంత్రాల రుణాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల్ల శ్రీనివాస్, బెజ్జం సాయి, బ్యాంకు క్లస్టర్ హెడ్ రాజేంద్ర ప్రసాద్, మేనేజర్ వేణు, నరసింహ, శశిధర్, డైరెక్టర్ భూతం చంద్రశేఖర్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# బీసీ నాయకులు జెండాలు పక్కన పెట్టాలి

- అగ్రకుల నాయకులకు మింగుడు పడతలేదు
- రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మ కురుమ



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11 (జనంసాక్షి) :**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం రోజున రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మ కురుమ పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు తమ తమ పార్టీ జెండాలు పక్కన పెట్టాలని, అలాగే బీసీ మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు, బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కొన్ని ఏళ్లుగా అగ్రకులాల వారు రాజ్యాన్ని ఏలుతున్నారు, రాజ్యాధికారం పొందుతున్నారు, పెత్తనం చెలాయిస్తున్నారు. అయినా స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం ఇవ్వడంతో అగ్రకుల నాయకులలో కొంతమందికి మింగుడు పడతలేదు. ఈరిజర్వేషన్లను అమలు పరచడంలో రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు. ఎక్కడ మా చేతుల నుంచి రాజ్యాధికారం చేజారుతుందేమో అన్న దూరాలోచనతో కోర్టులకు ఎక్కడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యేలు మీరే, ఎంపీలు మీరే, ఎమ్మెల్సీలు మీరే, జిల్లా చైర్పర్సన్లు అని ఉంటే అవి కూడా మీవే, ఇంకా ఎన్నాళ్లు ఈరాజకీయ కుట్రలు? ఇంకా ఎన్నాళ్లు మోసపూరిత మాటలు మాట్లాడుతారు. ఈపార్టీలకు చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఆగేవా? కోర్టులో కేసుకు ఉసుగొలుపే వాళ్ళా? మీకున్నది సవితి తల్లి ప్రేమే తప్పా! నిజమైన ప్రేమకాదు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు రాజకీయ రంగులు పులుముతున్నారు. ఆ మడుగు నుంచి ఈ మడుగుకు, ఈ మడుగు నుంచి ఆ మడుగుకు కప్పలు దుంకినట్లు దుంకీ రాజ్యాధికార కుట్రలు చేస్తున్నారు. ఈ చిన్న సర్పంచు, వార్డ్ మెంబర్లకే ఇంత రాధాంతం,కండ్లమంట ఉంటే రానున్న రోజుల్లో రేపటి తరానికి రాబోయే అధికార పీఠం బీసీలకు రాణిస్తారా.? 5 శాతం ఉన్నవాళ్లు 10% రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు మా బీసీ బిడ్డల జనాభా ప్రతిపాదన ప్రకారంగా 57% ఉన్న మేము ఇంకా ఎంత రిజర్వేషన్ అనుభవించాలి. మీకంటూ మనస్సాక్షి ఉంటే, చిత్తశుద్ధి ఉంటే 42 శాతానికి కట్టుబడి ఉండండి. తక్షణమే రిజర్వేషన్ అమలు చేయండి. అంతేగాని కాదు, కూడదు అంటే ప్రతి ఒక్క బీసీ బిడ్డ మరొక సర్వాయి పాపన్న, ఓ దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, మారోజు వీరన్న, బెల్లి లలిత అవ్వక తప్పదు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మ కురుమ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి ఉప్పరగోని రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తుపల్లి యాదయ్య, బీసీ సంక్షేమ సంఘం మహిళ మండల అధ్యక్షురాలు చెర్క సత్తమ్మ, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తెలంగాణ బిక్షం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకని నరేందర్ యాదవ్, ఉప్పరగోని శేఖర్, కత్తుల కృష్ణయ్య, గణం హరి ప్రసాద్, బీసీ ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగయ్య మరణం కుటుంబానికి పార్టీకి తీరని లోటు: రణపంగ కృష్ణ



**పెన్ పహాడ్, అక్టోబర్ 11 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని ధర్మపురం గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు ఎర్రజెండ ముద్దుబిడ్డ వల్దాస్ లింగయ్య అనారోగ్యంతో మరణించారు. ఆయన పార్థిక ప్రార్థిమదేహానికి ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మాట్లాడుతూ లింగయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా చేతపట్టి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలను చైతన్య చేయడం కోసం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాట ఆటల ద్వారా ప్రజలను మేల్కొల్పి ప్రజా ఉద్యమాలు నిర్వహించారు. వారి యొక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఎర్రజెండా పక్షాన ప్రజా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నెమ్మాది లక్ష్మి, మండల కమిటీ సభ్యుడు రణపంగ బుచ్చి రాములు, శాఖ కార్యదర్శి మోదుగు రవీందర్ రెడ్డి, నెమ్మది లింగయ్య, వల్దాస్ సైదులు, నెమ్మది రాధాకృష్ణ, వెంకయ్య, సోమయ్య, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.



# ఆడబిడ్డకు ఆర్థిక సహాయాన్ని అందించిన గోపిక్రిష్ణ

## ఇచ్చిన మాట ప్రకారం వివాహానికి ఆర్థిక సహాయం

**పెన్‌పహాడ్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :**
ఇచ్చిన మాట ప్రకారం ఆడబిడ్డ వివాహానికి జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు దొంగరి గోపికృష్ణ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని లింగాల గ్రామంలో తన తాత తండ్రుల జ్ఞాపకార్థం గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఎవరి ఇంట్లో ఆడబిడ్డ వివాహం జరిగిన అదేవిధంగా ఎవరింట్లో వ్యక్తులు మృతి చెందిన తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే గ్రామానికి చెందిన మామిడి కృష్ణయ్య నీలవేణిల కుమార్తె గౌతమి ప్రశాంత్ ల వివాహానికి హాజరై వివాహ సమయంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవ పట్ల నిబద్ధత సామాజిక బాధ్యతతో ముందుకు సాగిపోతున్న దాత దొంగరి గోపికృష్ణను వివాహానికి హాజరైన పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లెపల్లి దుర్గారావు, మామిడి రాఘవయ్య, మామిడి సర్వయ్య, మామిడి వెంకన్న, దుగ్గి దసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సాధికారతను పెంపొందించాలి ఎస్ఐ గోపికృష్ణ

## జస్ట్ రైట్స్ ,యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన



**పెన్ పహాడ్ అక్టోబరు 12 (జనం సాక్షి) :** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జస్ట్ రైట్స్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సునిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై కస్తాల గోపికృష్ణ, ఎయిడ్ సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ మొబైలేజర్ వి. సోమన్న మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత , వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమని , వాటిని నిర్మూలించాలని తెలిపారు. బాలికల హక్కులను పరిరక్షించాలని, బాలికల పై జరిగే దాడులను హింసలను అరికట్టాలని అక్టోబర్ 11న బాలికల దినోత్సవం సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసియా జెబినా, ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ షేక్ అలీముద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పదసంచలన్ కార్యక్రమం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** విజయదశమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో పదసంచలన్ కార్యక్రమంను శనివారం ఘనంగా నిర్వహించారు.స్వయం సేవకులు గణవేషంలో పట్టణ వీధులలో శోభాయాత్రగా పదసంచలన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజ మనోహర్ రెడ్డి,ప్రధాన వక్తగా అప్పల ప్రసాద్ జీ పాల్గొన్నారు.అప్పల ప్రసాద్ జీ మాట్లాడుతూ పంచ పరివర్తన యొక్క ఆవశ్యకతను, దాని ద్వారా వ్యక్తి నుండి సమాజం వరకు జరిగే మార్పు గురించి తెలిపారు.భారతదేశ మహిమాన్వితమైన సంస్కృతి, ఆధ్యాత్మికత, ప్రపంచానికి ఇచ్చిన విలువలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన ఏరుకొండ చరణ్ తేజ్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన ఏరుకొండ రాము లలిత దంపతుల కుమారుడు ఏరుకొండ చరణ్ తేజ్ మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో ఎయిమ్స్ లో 43388 ర్యాంకు సాధించాడు. స్టేట్ లో 649 ర్యాంకు సాధించాడు. ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ లో వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. చరణ్ తేజ్ ఎల్కేజీ నుండి ఫిఫ్త్ వరకు పట్టణంలోని శ్రీ కృష్ణవేణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో చదివాడు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు దేవరకొండ పట్టణంలోని ఎస్పిఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పూర్తిచేసి పదవ తరగతిలో 9.7 మార్కులు సాధించాడు. ఇంటర్ బైపీసీ హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో చదివి 937 మార్కులు సాధించాడు. నీట్ పరీక్షలో 508 మార్కులు, 43388 ర్యాంకు సాధించాడు. తెలంగాణ స్టేట్ లో 649 ర్యాంకు సాధించాడు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కౌన్సిలింగ్ లో వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. దీంతో మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీట్ సాధించిన చరణ్ తేజను వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభినందించారు. పిల్లలు ఉన్నత విద్య చదివి మంచి గుర్తింపు పొందినప్పుడే తమకు ఆనందంగా ఉంటుందని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను అభ్యసించి ముందుకెళ్లాలని కోరారు. వైద్య వృత్తిని ఎంచుకోవడమే సేవా తత్వం ఉన్న విద్యార్థుల లక్షణమని ప్రజాసేవలో పాత్రులు కావడం అదృష్టం అన్నారు. సమాజంలో వైద్యుడిని భగవంతుడితో సమానంగా చూస్తారని అలాంటి వైద్య వృత్తిని తమ కుమారుడు ఎన్నుకోవడం సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఏరుకొండ చరణ్ తేజ్ బాల్యం నుండి విద్యలో ప్రతిభ కనబరచుతు పెద్దలపట్ల గౌరవం, భక్తి భావం ఉన్న విద్యార్థిగా గుర్తింపు పొందాడు. ఇదే సత్ప్రవర్తనతో మునుముందు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన ఆశయాలను నెరవేర్చుకోవాలని పలువురు ఆశీర్వదించారు. ప్రభుత్వాలు తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వసతులు కల్పించి ప్రోత్సాహకంగా నిలవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ నేను ఇంతటి వాడిని కావడానికి మా తల్లిదండ్రులు, గురువులే కారణం. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని సమాజం గర్వపడేలా కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తా అని అన్నారు.







## పోలీసుల సమక్షంలోనే దాడి హేయమైన చర్య : గురజాల గోపి

**ఇబ్బందులకు గురి చేసే రాంప్ ను వెంటనే రద్దు చేయాలి..**

**దౌర్జన్యాలకు పాల్పడితే ఉరికించి కొడతాం.,**

**మణుగూరు,అక్టోబర్ 11 (జనంసాక్షి):** రక్షక భట నిలయంలో సామాన్యుడికి రక్షణ కరువైందని జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి అన్నారు. శనివారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కమలాపురం ఇసుక ర్యాంపు అక్కడి గ్రామస్తులకు శాపంగా మారిందని స్థానిక ప్రజలు,విద్యార్థులు పాదచారులు రైతులు ఇసుక లారీలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించాల్సినా పోలీసులు గుత్తే దారులకు వత్తాసు పలుకుతూ పోలీస్ స్టేషన్లోనే బాధితుడి పై తీవ్రంగా దాడి చేయడం సమంజసం కాదని ఇలాంటి సంఘటన పునరావృతం అయితే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. ఎంతో మందిని ఇబ్బందికి గురిచేసే కమలాపురం ఇసుక ర్యాంపును రద్దుచేసి కమలాపురం గ్రామస్తులను రక్షించి రాకపోకలకు ఇబ్బంది పెట్టే సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ పింగళి మాధవరెడ్డి చారి రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డి బోయిన రేణుక దేరంగుల సుజత, కన్నాపురం వసంత కన్నాపురం శైలజ, డాకూరి సౌజన్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సారపాకలో బిసి ఐక్యవేదిక సమావేశం

**○ బీసీ లందరూ సకాలంలో హాజరు కావాలి**

**○ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలోని బిసి అందరు నేడు సారపాకలో నిర్వహించనున్న బీసీ సంఘం ఐక్య వేదిక సమావేశానికి హాజరుకావాలని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో ఎన్నికల నిర్వహణపై జీవో నెంబర్ 9 పై స్టే విధించడంతో ఎన్నికల నిర్వహణ ఆగిపోయింది. బీసీలకు అన్యాయం జరిగింది. దీనిపై మండల వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు అందరమూ సమావేశమై భవిష్యత్ కార్యాచరణ చర్చించాలని నిర్ణయించారని పార్టీలకతీతంగా అన్ని కుల సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని పిలుపునిచ్చారు.



## లీగల్ సర్వీస్ అథారిటీ జోక్యంతో కుట్టుమిషన్ల పంపిణీ

**రానివారికి త్వరలో కుట్టుమిషన్లు పంపిణీ**

**చంద్రుగొండ, అక్టోబర్ 11( జనంసాక్షి):** గత ప్రభుత్వంలో కుట్టుమిషన్లు నియోజకవర్గానికి వచ్చినప్పటికీ పలుచోట్ల పంపిణీ కాకపోవడంతో లీగల్ సర్వీస్ అథారిటీకి లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. దీంతో పలుచోట్ల ఇటీవల కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. క పలువురు లబ్ధిదారులకు కుట్టుమిషన్లు అందించాల్సి ఉండగా చంద్రుగొండ మండలంలోని కుట్టు మిషన్లు రాని మైనారిటీ మహిళా లబ్ధిదారులు డి ఎల్ ఎస్ ఏ న్యాయమూర్తి కి దరఖాస్తు అందజేయగా వాటిని పరిశీలించి మైనార్టీ జిల్లా సంక్షేమ అధికారి సంజీవరావు ను దానికి సంబంధించిన వివరాలను తెలపాలని ఆదేశించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన తెలిపినట్లు చంద్రుగొండ మండల న్యాయ సేవా సమితి లీగల్ సభ్యురాలు షాజహా విలేకరులకు తెలిపారు. త్వరలో మిగతా వారికి కూడా కుట్టుమిషన్లు అందజేరు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్న పనులు సైతం కాని పరిస్థితి

**○ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ..**

**○ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి..**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్న పనులు సైతం కాని పరిస్థితి ఉందని భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ తహసీల్దార్ కార్యాలయం లో రైతులకు చిన్న పనులు కూడా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



సంజీవరెడ్డిపాలేం గ్రామానికి చెందిన రైతు కైపు శ్రీనివాసరెడ్డి సర్వే చేసి హద్దులు నిర్ణయించమని అర్థిస్తూ మీ సేవలో 2025 మే 26న చలానా రుసము చెల్లించి 5 నెలలు గడుస్తున్నా ఈరోజు వరకు పట్టించుకున్న నాధుడు లేడనీ.. బూర్గంపహాడ్ రెవిన్యూ గ్రామంలో 20 సంవత్సరాల క్రితం కొనుక్కున్న వ్యవసాయ భూమికి, రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల వ్యవసాయ భూమి కొన్న వారి పేరు కాకుండా ఇతరుల పేరు మీద రికార్డుల్లో చూపిస్తుందని, అక్రమంగా మార్చుకున్న వారిని ప్రాసిక్యూట్ చేయాలని, అక్రమంగా రికార్డుల్లోకి ఎక్కించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, రికార్డులను సరిచేసి రిజిస్ట్రేషన్ ద్వారా క్రయము పొందిన వారికి వారికి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకుని ఆరు నెలలు గడుస్తోంది. బూర్గంపహాడ్ తాసిల్దారు చుట్టూ సబ్ కలెక్టర్ చుట్టూ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి అందరికీ దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు పట్టించుకున్న నాధుడు లేడని డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల పనితీరని ముఖ్యమంత్రి కి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.. జరుగుతున్న విషయాలను ప్రభుత్వ శ్రేయోభిలాషిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళడం తన బాధ్యతనీ.. అశ్రద్ధ వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రికి భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



**చంద్రుగొండ, అక్టోబర్ 11(జనంసాక్షి ):** ఆనాటి చదువులు ఆనాటి మధురాలు ఆనాటి జ్ఞాపకాలు మరలా తిరిగి వస్తే ఎలా ఉంటుంది. 1994 లో పదవ తరగతి చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం అయిన పాలెం లక్ష్య గార్డెన్లో కలుసుకొని నాటి జ్ఞాపకాలు అల్లరిని గుర్తుచేసుకొని ఆనందంతో గడిపారు. మళ్లీ ఆ రోజులు వస్తే బాగుండు అనుకునే విధంగా నాటి సంగతులను నెమరు వేసుకుంటూ తమ జీవితాలను తీర్చిదిద్దిన చంద్రుగొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ వంతుగా ఏదైనా సహాయం చేయాలని నిర్ణయానికి వచ్చారు. త్వరలో మరొకసారి సమావేశం అవుతామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చీదల్ల పవన్ సురా వెంకటేశ్వర్లు ఆంగోతు శ్రీను షబ్బీర్ హుస్సేన్ కుక్కడపు నాగేశ్వరరావు కుక్కడపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ




**ఖమ్మం, ఆగష్టు 11 (జనంసాక్షి)**
ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, ల అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో ముఖ్యఅతిథిగా ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్, పిసిసి కోఆర్డినేటర్స్ డాక్టర్ పి.శ్రవణ్ కుమార్ రెడ్డి, రవళి రెడ్డి, రాజీవ్ రెడ్డి, చెక్కిలం రాజేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, అనుబంధ సంఘాల అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్ మాట్లాడుతూ.. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మరియు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ శ్రేణుల నుంచి దరఖాస్తులు అందజేయాలని కోరనైనది అనంతరం బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు అదేవిధంగా నియోజకవర్గం లోని బ్లాక్ ల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని అట్టి సమావేశాల్లో కూడా అబ్జర్వర్ కు మరియు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుల వారికి దరఖాస్తులు అందజేయవలసిందిగా కోరనైనది ఇట్టి ఫార్మాట్ ను బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అందజేయమైనది, వాట్సాప్ గ్రూప్ లలో కూడా పంపించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గాలలో బ్లాక్ ల వారీగా జిల్లా అబ్జర్వర్ పర్యటన వివరాలు క్రింద తెలిపిన విధంగా పేర్కొన్నారు. 12-10-2025 న ఉదయం 09:00 నుంచి సాయంత్రం 06:00 వరకు ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లోని,13-10-2025 న ఉదయం 09: గంటల నుంచి 01:00 వరకు రఘునాథపాలెం మండలం,13- 10- 2025 న మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 06:00 గంటల వరకు జిల్లా మరియు నగర అనుబంధ సంఘాల అధ్యక్షులతో,14-10-2025 న ఉదయం 09:00 గంటల నుంచి 01:00 గంటల వరకు పాలేరు నియోజకవర్గం లో ఏ బ్లాక్ మరియు 02:00 నుంచి 06:00 గంటల వరకు పాలేరు బి బ్లాక్,సత్తుపల్లి నియోజవర్గంలోనీ ఏ బ్లాక్ లో 15-10-2025 న ఉదయం 09.00 గంటల నుంచి 01:00 గంటల వరకు, మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 06 గంటల వరకు బి బ్లాక్ లో 16-10-2025 న 09:00 నుంచి మధ్యాహ్నం 01:00 వరకు ఏ బ్లాక్ మరియు మధ్యాహ్నం 02:00 నుంచి సాయంత్ర 06:00 గంటల వరకు బి బ్లాక్ లో17-10-2025 న మధిర నియోజకవర్గం లోనీ ఏ బ్లాక్ లో 09:00 గంటల నుంచి 01:00 వరకు, మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 06:00 గంటల వరకు బి బ్లాక్ లో18- 10- 2025 న ఉదయం 09:00 గంటల నుంచి 01:00 గంట వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్స్, మరియు మేధావులతో, మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 06:00 గంటల వరకు న్యాయవాదులు మరియు ప్రొఫెషనల్స్ తో. 19-10- 2025 న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో 09:00 గంటల సాయంత్రం 06:00 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షా పదవికి మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షా పదవికి దరఖాస్తుదారులతో వన్ టు వన్ కార్యక్రమం నిర్వహించబడును కావున గమనించగలరు వారు అన్నారు

## బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి



**చౌటుప్పల్ అక్టోబర్ 11 (జనం సాక్షి) :**
ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందిన మండల పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు పులనగారి వెంకటేశం కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు సేఫ్టీ కిట్స్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉష్కగుల శ్రీనివాస్, బత్తుల లక్ష్మయ్య, అంతటి అశోక్, మారగొని అశోక్, ఉప్పు రాములు, నల్లంకి ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదబాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కారేపల్లి, అక్టోబర్11(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం తులిస్యతండాకు చెందిన లకావత్ ఆకాష్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని ప్రయివేచ్ ఆసుపత్రిలో చికిత్స పొంగదుతున్నాడు. కాంగ్రెస్ నాయకులు సపావట్ నాగులు నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శనివారం ఆసుపత్రిలో ఆకాష్‌ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వైద్యులత్ మాట్లాడి మెరుగైన వైద్యం అందిచాలని సూచించారు.

# దామోదర్ రెడ్డికి నివాళులు అర్పించిన పాశం రాంరెడ్డి



**మాడ్గులపల్లి అక్టోబర్ 11(జనంసాక్షి):**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి. దామోదర్ రెడ్డి చిత్రపటానికి శనివారం తుంగతుర్తి లోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్వగృహం లో నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పాశం.రాంరెడ్డి పులామాల వేస నివాళులర్పించారు.అనంతరం దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని పరమార్శించారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి తుంగతుర్తి సూర్యాపేట ఎమ్మెల్యే గా మంత్రి గా తుంగతుర్తి, సూర్యపేట నియోజక వర్గాల అభివృద్ధితోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజలసంక్షేమానికిచేసినసేవలుమరవలేనివాన్నా రు . ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కి పెద్దదిక్కుగా నిలబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల శ్రేయస్సుకోసం పరితపించిన గొప్పమానవతవాది రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని కొని యాడారు. తుంగతుర్తి ,సూర్యపేట ప్రాంతం లో దామన్న లేని లోటు పూడ్చలేనిదనితుంగతుర్తి చరిత్రలో చెదరని చేరగని పేజి దామన్న జీవితచరిత్ర అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం.సంపత్ రెడ్డి , నల్లగొండవ్యవసాయమార్కెట్ చైర్మన్ జూకురి . రమేష్ , జిల్లా.కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల.రవిందర్ రెడ్డి, తిప్పర్తి మాజీ సర్పంచ్ జాకటి.మోష , రజకసంఘం జిల్లానాయకులునలపరాజు.శ్రీనివాస్ లు పాల్గొని దామోదర్ రెడ్డి దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



## రాంరెడ్డి దామోదర్ రెడ్డి సేవలు మరువలేనిది వారి ఆశయాలను సాధిద్దాం

### దామన్న మరణం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి,అక్టోబర్11(జనం సాక్షి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి బ్రదర్స్ సేవలు చిరస్మరణీయమని,ఆయన దామన్న మృతి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా,తుంగతుర్తిలో నిర్వహించిన దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంచి మనిషికి నిలువెత్తు రూపం దామోదర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి,రాంరెడ్డిచరణ్ రెడ్డి,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,దమ్మలపాటి సత్యనారాయణ,రెడబోత్ గోపిరెడ్డి,దేవేండ్ల రామకృష్ణ,దొడ్ల వేణు,బత్తుల ఉపేందర్,మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య, కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు. కొమ్మినేని శ్రీనివాసరావు,దేవేండ్ల నాగేశ్వరరావు,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావ్ సింగ్,తాళ్ల గూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు పుచ్చకాయల అప్పారావు, పుచ్చకాయల ప్రభాకర్ రావు,పుచ్చకాయల గోపాలరావు, పుచ్చకాయల నాగేశ్వరావు, నల్లమోతు మురళి,దార సుందరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం సబబు కాదు

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు

### నాగవెల్లి మధు



**వేములపల్లి అక్టోబర్ 11(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ చేసిన తీర్మానం ఆధారంగా జీవోను అగ్రకుల నాయకులు అడ్డు పడాలనుకోవడం సరైనది కాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు వేములపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాన్ని అడ్డుపెట్టుకొని బీసీల నోటికాడిముద్దనిలాక్కుంటున్నారని జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ కల్పించే హక్కు రాజ్యాధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం జీవో విడుదల చేయడం అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ సరైన పత్రాలు లేవన్న కారణంతో రిజర్వేషన్లను నిలిపివేసిస్తూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే విధంగా అన్ని పార్టీలలోని అగ్రకుల నాయకులు చక్రం తిప్పారని ఆయన ఆరోపించారు. తెలంగాణ లోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణలోని బీసీ సమాజం ఇప్పటికైనా ఏకతాటిపైకి వచ్చి మనహక్కులకోసంఉద్యమించ కపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు కలిసి పార్టీలకతీతంగా పోరాడితే తప్ప 42 శాతం రిజర్వేషన్ హక్కును సాధించుకో లేమన్నారు. బీసీ సమాజం యావత్తు మరొకసారి రోడ్లమీదకివచ్చిపోరాడేసమయంఆసన్నమైందన్నారు. బీసీలపై చిన్న చూపు చూస్తు బీసీలను అనగ దొక్కాలని చూస్తున్న అగ్రకులనాయకత్వంపై తిరుగుబాటు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ అమలులో ఏబిసిడి వర్గీకరణ చేసి ఇప్పటివరకు చట్టసభలలో ప్రాతినిధ్యం లేని కులాలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు.

# బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ..

**భద్రాచలం అక్టోబర్ 11 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటినుండి బీసీ పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీయే ఉందన్నారు. బీసీలకు గుర్తింపు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అందులో భాగంగానే స్థానిక ఎలక్షన్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అందరూ కోర్టులో బీసీలకు అనుకూలంగా వాదనలు వినిపించారని, బిఆర్ఎస్ కానీ బీజేపీ పార్టీలు కోర్టులో వాదనలు వినిపించడానికి కూడా సహకరించడం లేదన్నారు. బిఆర్ఎస్ బిజెపిలు కుమ్మక్కై కోర్టులో, గవర్నర్ వద్ద బిల్లులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారాన్నారు. బిఆర్ఎస్, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ మీద ఒత్తిడి తీసుకువచ్చి బిల్లును ఆమోదించదానికి కృషి చేయాలని, లేదంటే బీసీ వ్యతిరేకులుగా పరిగణించే పరిస్థితి వస్తుందన్నారు. బీసీ బిల్లును మొదటి నుండి వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్ బిజెపిలో కాంగ్రెస్ పార్టీ బిల్లు ప్రతిపాదించి అసెంబ్లీలో ఆమోదించితే బిల్లుకు సపోర్టు చేయకపోగా ప్రజలలో గందరగోళం సృష్టించి కొంతమంది బీసీ



నాయకులతో దొంగ ఉద్యమాలు చేపించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాతీర్పు కాంగ్రెస్ కు అనుకూలంగా ఉందనే భయంతో బిఆర్ఎస్, బిజెపి లు కుట్రలు పన్నుతున్నారని, బిఆర్ఎస్ బిజెపిలకు నిజంగా బీసీల పై చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లుకు గవర్నర్, రాష్ట్రపతి వద్ద వెంటనే ఆమోదింప చేయడానికి కృషి చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన 42 శాతం సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి పదవులలో పార్టీ తమదైన బీసీలకు 42 శాతం ఇచ్చి న్యాయం చేస్తుందన్నారు. మీరు కూడా బిఆర్ఎస్ బిజెపిలో బీసీల తరఫున న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటే 42% మీరు కూడా పార్టీ ఇచ్చే బి ఫామ్ లు బీసీలకు 42% బిఫాం లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? లేదా బహిరంగగా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు రత్నం రమాకాంత్, బుడగం శ్రీనివాస్, కొండిశెట్టి కృష్ణమూర్తి , భోంబోతుల రాజీవ్, గండేపల్లి హనుమంతరావు, చింతాడి చిట్టిబాబు, మామిడి పుల్లారావు, దొడ్డిపట్ల కోటేష్, చింతాడి రామకృష్ణ, గాడి విజయ్, బండారు కృష్ణ, గాడి రాజేష్, ఏలూరి రాము తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుడిని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (జనంసాక్షి) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల "జనంసాక్షి" విలేకరి శ్రీనివాస చారి కి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయనను మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శనివారం పరామర్శించారు. వైద్య చికిత్సల అనంతరం ఆయన ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగ క్షేమాలను మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల యాత్ అధ్యక్షులు గోనెల నాని, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహ రావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరావు, తోకల సతీష్, పాత్రికేయులు కోట రమేష్, మాజీ వార్డ్ మెంబర్ సౌకత్ అలీ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బర్ల సత్యనారాయణ, మందా ప్రసాద్, సంకూరి సతీష్, తోకల సాయి, గుండె సతీష్, కోట సంతో ష్, శ్రీను, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి - సిపిఎం



**పెనుబల్లి,అక్టోబర్ 11(జనంసాక్షి)**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 న పెనుబల్లి మండల కేంద్రం,వీఎం బంజర్ లో సీఐటీయూ ఆద్వర్యంలో ప్రదర్శన,నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు తెలిపారు,చీపి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం పెనుబల్లి లోని చలమాల సూర్యనారాయణ భవనంలో జరిగిన సీఐటీయు మండల కమిటి సమావేశంలో విఠల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గ సమస్యలను విస్మరించాయని,ఆందోళనలు నిర్వహించినా పట్టించుకున్న పాపాన పోవడం లేదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్మిక వర్గ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలోచిట్టిమోదు కృష్ణయ్య, చందు, క్రాంతి,కొప్పుల కృష్ణ,వంగా కృష్ణ,శాంత కుమారి,రవీంద్ర,తాండ్ర రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



భాగం అజిత - పత్తిపాక నాగ సులోచన

# మహిళా హక్కులను కాపాడుకుందాం

**ఖమ్మం, (జనంసాక్షి) :**

మహిళల హక్కులను కాపాడడంలో ఐద్వా కార్యకర్తలు ముందుండాలని ఐద్వ రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి అన్నారు. ఐద్వా ఖమ్మం జిల్లా నాలుగో మహాసభ ఖమ్మం లోని మంచి కంటి భవన్లో పత్తిపాక నాగ సులోచన, షేక్ మెహరున్నిసా బేగం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మహసభల ప్రారంభ సూచికంగా ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పటికీ ఇప్పటికీ వారిపై వేధింపులు, లైంగిక దాడులు, వివక్ష ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు ఉద్యమించి, మహిళల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి పద్మ, మెరుగు రమణ మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై వివక్ష రెట్టింపు స్థాయిలో ఉంటుందని విమర్శించారు. మతం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను విడదీస్తూ కుళ్లు రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. 2026 జనవరి 25 నుండి 30వ తేదీ వరకు జరిగే ఆలిండియా ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఐద్వా నాయకులు కత్తుల అమరావతి,గుడిమెట్ల రజిత, ఫరీదా, అమీనా, బీబీ, రమ, నాగమణి, పద్మ, పావని, కుమారి, మంగ తదితరులు పాల్గొన్నారు.

### ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

ఐద్వా ఖమ్మం డివిజన్ నూతన కమిటీ శనివారం మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదవ ఖమ్మం డివిజన్ అధ్యక్షురాలిగా భాగం అజిత, కార్యదర్శిగా పత్తిపాక నాగ సులోచన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఖమ్మం డివిజన్లో ఐద్వాను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.



## బేతంపూడి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పీఎం ధన్-ధాన్యా కృషి పథకాన్ని వీక్షించిన రైతులు

**టేకులపల్లి, అక్టోబర్ 11(జనంసాక్షి):**

టేకులపల్లి మండల కేంద్రంలోని బేతంపూడి వ్యవసాయ సహకార పరపతి సంఘము ఆధ్యర్వంలో పీఎం ధన్-ధాన్యా కృషి పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగ, పశు సంవర్ధక, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ ప్రాజెక్ట్ క్రింద వెనుకబడిన వంద జిల్లాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడిచే ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు,సంఘ సభ్యులు దోర్నాల విజయ మోహన్ రావు, ఉల్లోజి ఉదయ్, భుక్య బాలాజీ, సంఘ రైతులు, సంఘ సిబ్బంది, ఇఫ్కో కంపెనీ బాధ్యులు కందుల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైరైన ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**మధిర, అక్టోబర్ 11 (జనంసాక్షి):**

2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల పెన్సనరీ బెనిఫిట్స్ గ్రాట్యూటి,కమ్యుటెడ్ వాల్యు ఆఫ్ పెన్షన్ (%జవూ%), దాచుకొన్న సొమ్ము %ుఖీ, +×ూ%, ఎరండ్ లీవు సొమ్ములు,ఇతర అరియర్స్ ను వెంటనే చెల్లించాలని కోరుతూ మెమోరాండం ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి పంపాలని మధిర తహసీల్దార్ కు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. సాంబయ్య, మీరా ఖాన్, సీనియర్ నాయకులు అనుమోలు భాస్కర్ రావు లు సమర్పించారు. 20 నెలల నుండి పెన్షనరీ బెనిఫిట్స్ అందక రిటైరైన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మానసిక ఆందోళన,అనారోగ్యం కలిగి కొంతమంది మరణించారని తహసీల్దార్ కు వివరించారు. ప్రభుత్వానికి అనేకసార్లు ప్రాతినిధ్యం చేశామని,కోర్టు ఉత్తర్వుల ను కూడా పట్టించుకోవడం లేదని, రిటైరైన కొంతమందికి అక్రమ పద్ధతిలో విడుదల అవుతున్నాయని తెలిపారు. డివిజన్ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమ%శీ% లో ఉపాధ్యక్షులు మొండ్రు ఆశీర్వాదం, సీనియర్ నాయకులు చాగంటి సూర్యనారాయణ, బోజెడ్ల ప్రభాకర్, %జూ%. సాంబ శివ రావు, %ణ%. బుచ్చిబాబు, ,







రాఘవులు , కోన బాబు రావు, చెరుకూరి వెంకట రావు, కర్నాటి కృష్ణా రావు,ధనిశెట్టి భాస్కర రావు ,మహిళా నాయకులు %వీ%. కస్తూరి బాయ్, దేవమని తదితరులు పాల్గొన్నారు.